# ప్రభాత సమాచారం

https: epaper. prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ బుధవారం | 18 డిసెంబర్ 2024 | ■ 7 పేజీలు




## 'డబుల్' పురోగతిపై సమగ్ర నివేదిక ఇవ్వాలి

■ అధికారులకు నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభివన్ ఆదేశం

■ తహసీల్దార్‌లు, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష ■ చేపట్టిన ఇండ్ల పురోగతి కలెక్టర్ ఆరా




# ఆడిన బాసలూ.. ఇచ్చిన మాటలూ.. ఏ మాయే..?

■ పట్టువదలని సమగ్ర శిక్ష ఉద్యోగులు

■ తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం..

■ ఎనిమిదవ రోజుకు చేరిన సమ్మె

■ తమ న్యాయమైన డిమాండ్ పరిష్కరించే వరకు సమ్మె విరమించేది లేదు..

■ నిర్మల్ జిల్లా కేంద్రంలోని రోజుకో విధంగా వినూత్న నిరసన

■ ప్రభాతసమాచారం, నిర్మల్

ఆడిన బాసలూ.. ఇచ్చిన మాటలూ.. ఏమాయే. ఏ (మాయే)..అంటూ ఆవేదన , నిలదీతలతో ప్రభుత్వానికి తమ సమస్యలను ఏకరవు పెడుతూ కొనసాగిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె మంగళవారంతో ఎనిమిది రోజులకు చేరుకుంది. పట్టు వదలకుండా రోజుకో తీరు తమ పోరాట పంథాను మారు స్తూ ప్రభుత్వానికి తమ నిరసన సెగను చూపిస్తున్నారు. ఎన్నికలకు ముందు సీఎం ఇచ్చిన హామీ మేరకు తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరేవరకు సమ్మె కొనసాగిస్తామంటూ సమగ్ర శిక్ష ఉద్యోగులు ఒకవైపు పట్టు వదలకుండా ఉద్యమం కొనసాగిస్తుంటే ప్రభుత్వం మాత్రం తమకు పట్టనట్లుగా ఉండడాన్ని అందరూ తప్పు పడుతున్నారు. హామీ ఇచ్చాం ..నెరవేరుస్తాం..కొంచెం ఓపికతో ఉండండి అంటోంది ప్రభుత్వం.ఇంకెప్పుడు నెరవేరుస్తారు, పట్టం ఎక్కి సంవత్సరం దాటింది . కనీసం టైం స్కేల్ అయిన ఇచ్చి ఆదుకోండి అంటున్నారు సమగ్ర శిక్ష ఉద్యోగులు , వారికి బాసటగా నిలుస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయ, రాజకీయ సంఘాల నేతలు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వ అధినేతలతో ఉన్నత అధికారులతో వారి మొరను వినిపిస్తున్నారు.



### ప్రభుత్వ ఆస్పత్రిని

## తనిఖీ చేసిన కలెక్టర్

■ ఆస్పత్రిలో వైద్య సేవలపై కలెక్టర్ కుమార్ దీప్‌క్ ఆరా

■ ప్రహరీ నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయండి..

■ ఆస్పత్రిలో వైద్యులు, సిబ్బంది నియామకానికి కృషి..

■ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

వైద్య సిబ్బందిని నియమించేలా కృషి చేస్తానని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బెల్లంపల్లి ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రిని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని డయాలసిస్ సెంటర్, ల్యాబ్, వివిధ విభాగాలు, వార్డులను ఆయన పరిశీలించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను అక్కడే ఉన్న రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆప్పత్రిలో వైద్య నిపుణులను నియమించాలని వారు కలెక్టర్‌ను కోరారు.



### విడిపోయిన...

## గూడ్స్ రైలు బోగీలు

మంచిర్యాల జిల్లా తాండూరు మండలం ఐబీ సమీపంలో మంగళవారం గూడ్స్ రైలు బోగిలు విడిపోయాయి. కాగజ్ నగర్ వైపు నుంచి మంచిర్యాల వైపు వెళ్తున్న గూడ్స్ రైలుకు బోగీకి బోగీకి మధ్యలో ఉండే కప్లింగ్ ఊడిపోవటంతో రైలు బోగిలు విడిపోయాయి. రైల్వే అధికారులు, సిబ్బంది అప్రమతమై మరమ్మతులు చేసి గూడ్స్ రైలును పంపించారు.



## గట్టిగానే..గళమెత్తారు






తెలంగాణ శాసనసభ సమావేశాల్లో భాగంగా మంగళవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పెండింగ్‌లో పలు సమస్యలతో పాటు కొత్త మండలాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు కోసం ఉమ్మడి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు అసెంబ్లీలో గళమెత్తారు. సమస్యలు పరిష్కరించడంతో పాటు కొత్త మండలాలు, రెవెన్యూ విడిజన్లు ఏర్పాటు చేయాలని కోరారు. నియోజకవర్గాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు.

### క్రీడలతో

## మానసిక ఉల్లాసం

క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం, మానసిక విల్లాసం కలుగుతాయని, క్రీడారంగా అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం సిఎం కప్ 2024 క్రీడలను ప్రారంభించారు.

### ఫుడ్ పాయిజన్

## కారణం కాదు

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

మైనార్టీ పారశాల వసతి గృహ విద్యార్థుల అనారో గ్యానికి ఫుడ్ పాయిజన్ కారణం కాదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. మైనారిటీ పారశాల విద్యార్థుల అనారోగ్యంపై ప్రాంతీయ స్థాయి సమన్వయకర్త విచారణ నివేదిక ప్రకారం, నిన్న సాయంత్రం ఐదుగురు విద్యార్థులు స్నాక్స్, ఆహారం అతిగా తీసుకోవడం వల్ల స్వల్ప అనారోగ్యానికి గురి కావడంతో వెంటనే జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినట్లు తెలిపారు.

# గట్టిగానే..గళమెత్తారు

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పెండింగ్‌లో పలు సమస్యలతో పాటు కొత్త మండలాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు కోసం ఉమ్మడి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు అసెంబ్లీలో గళమెత్తారు. సమస్యలు పరిష్కరించడంతో పాటు కొత్త మండలాలు, రెవెన్యూ విడిజన్లు ఏర్పాటు చేయాలని కోరారు.**



## ఖానాపూర్‌లో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి

### ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గంలోని ఖానాపూర్ లో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అసెంబ్లీలో కోరారు. మంగళవారం అసెంబ్లీలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఖానాపూర్ ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తామని అబద్దపు మాటలు చెప్పి అధికారాన్ని చేజిక్కించుకున్నారని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజలను మోసం చేసిందని పేర్కొన్నారు. గతంలో అనేక సార్లు ఖానాపూర్ ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని ఉద్యమాలు, ధర్నాలు రాస్తారోఖోలు నిర్వహించారని గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికలో ఖానాపూర్ ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చామని, కచ్చితంగా ప్రభుత్వం ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని త్వరగా ఖానాపూర్ రెవెన్యూ డివిజన్ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా కరీంనగర్ జిల్లా సిద్దిపేట ఆర్టీసీ డిపో నుండి దస్తురాబాద్ మండలం గోడిసిర్యాల మీదుగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వరకు బస్సులను మళ్లించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు విజ్ఞప్తి చేశారు. సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు. బస్సులను మళ్లించడం ద్వారా అనేక మంది రవాణా కష్టాలు తీరుతాయని పేర్కొన్నారు.

బోథ్ రెవెన్యూ డివిజన్ గురించి

## అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**బోథ్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**
బోథ్‌ను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఈరోజు అసెంబ్లీలో ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అసెంబ్లీలో మాట్లాడుతూ అదిలాబాద్ వెళ్లాలంటే 100 కిలోమీటర్లు పోయి రావాలని, విస్తీర్ణంలో చాలా పెద్దగా ఉందని దాన్ని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి, సీతక్క ఇచ్చిన హామీని నెరవేర్చాలని కచ్చితంగా బోథ్ ను రెవెన్యూ డివిజన్ గా చేయాలని అన్నారు. మారుమూల ప్రాంతమైన గిరిజన ప్రాంతమని రోడ్డు సౌకర్యాలు, బస్సు సౌకర్యాలు తక్కువగా ఉంటాయని తెలిపి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రెవెన్యూ మంత్రిని రెవెన్యూ డివిజన్ చేయాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కోరారు.

## కాగజ్‌నగర్‌లో బస్సు డిపో ఏర్పాటు చేయాలి

### ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు

**బెజ్జూర్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**



కాగజ్‌నగర్ పట్టణంలో ఆర్టీసీ బస్సు డిపో ఏర్పాటు చేయాలని సిర్పూర్ టీ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. మంగళవారం రాష్ట్ర అసెంబ్లీలో కాగజ్‌నగర్ బస్ డిపో విషయమై అసెంబ్లీలో ప్రస్తావించారు. కాగజ్‌నగర్ పట్టణంలో బస్సు డిపో కోసం స్థలం అణువుగా ఉందని బస్సు డిపోను కచ్చితంగా ఏర్పాటు చేయాలని కోరారు. బస్సు డిపో ఏర్పాటు చేయని పక్షంలో స్థలం అన్యక్రాంతమయ్యే ప్రమాదం ఉందని, ప్రభుత్వం స్పందించి బస్సు డిపోను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కాగజ్నగర్ పట్టణం పారిశ్రామిక ప్రాంతం కావడంతో బస్సు డిపో కచ్చితంగా ఈ ప్రాంతానికి అవసరం ఉందని తెలిపారు. సిర్పూర్ నియోజకవర్గంలో గిరిజనులు అధికంగా ఉండడం వల్ల ఈ ప్రాంతానికి బస్సు డిపో కచ్చితంగా అవసరం ఉందన్నారు. గతంలో ఈ విషయమై రాష్ట్ర మంత్రికి లేఖ అందజేసినట్లు తెలిపారు.

## కరెంటుకు రూ.20 కోట్లు ఖర్చైనా.. నీళ్లు ఇవ్వలేదు..

### అసెంబ్లీలో ఎమ్మెల్యే పాయల శంకర్



**ఆదిలాబాద్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**
గత బీఆర్ఎస్ ప్రభుత్వం లో ఆదిలాబాద్ నియో జకవ ర్గంలో ప్రారంభమైన చనా క- కోరట ప్రాజెక్టుకు అవసరమైన కరెంటు కోసం 20 కోట్ల రూపాయలు ఖర్చయి, 90 శాతం పనులు పూర్తైనా నేటికి ఒక్క ఎకరాకు నీళ్లు అందని పరిస్థితి ఉందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. తెలంగాణ శాసనసభ సమావేశాల్లో భాగంగా మంగళవారం ఆదిలాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు, చనాక -కోరట ప్రాజెక్టుకు గతంలో ఇచ్చిన హామీ మేరకు నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా ఆదిలాబాద్ నియోజకవర్గంలో జైనథ్, బేల మండలాలలో 50వేల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో 1500 కోట్ల రూపాయలతో నిర్మించిన చనాక- కోరట ప్రాజెక్టు ద్వారా ఒక ఎకరాకు కూడా నీళ్లు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కానీ దీని కరెంటుకు మాత్రం 20 కోట్ల బిల్లు కట్టాల్సిన పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. ప్రాజెక్టు పూర్తయితే 50 వేల ఎకరాల ఆయకట్టు సాగు అవుతుందని వెల్లడించారు. రైతులకు అనుకున్నట్లుగా సాగునీరు అందించే అవకాశం ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా గత ప్రభుత్వం నిధులు ఇవ్వని కారణంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో కొత్తగా నిర్మితమవుతున్న ఆర్బీ నిర్మాణానికి పనులు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు.

## గంజాయిని రూపుమాపాలి

### ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ గౌష్ ఆలం



**బోథ్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**
నూతనంగా బోథ్ సీఐగా నియమితులైన ఏ వెంకటేశ్వరరావు ఈరోజు పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి బాధ్యతలను స్వీకరించారు. బోథ్ సర్కిల్ పరిధిలో ఎలాంటి గంజాయి పండించడం కానీ, వర్తకం కానీ, సేవించడం కానీ నిర్వహించకూడదని జిల్లా ఎస్పీ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలని తెలియజేశారు. బోథ్ సర్కిల్ పరిధిలో ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ ప్రజలకు మాదకద్రవ్యాల పై అవగాహన కల్పిస్తూ విద్యార్థులను మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని చైతన్య పరుస్తూ ఉండాలని సూచించారు. 2017 సంవత్సరంలో సీఐ గా పదోన్నతి పొంది మహబూబాబాద్ సిసిఎస్, భద్రాద్రి, కొత్తగూడెం,టేకులపల్లి లో విధులను నిర్వర్తించి ప్రస్తుతం అదిలాబాద్ జిల్లా బోథ్ కు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిసి దుర్గం శ్రీనివాస్, బోథ్ ఎస్ఐ ప్రవీణ్, సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్ణీత గడువులోగా సర్వే పూర్తి చేయాలి



**ఆసిఫాబాద్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**
ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం ఆసిఫాబాద్ మండలం అంకుశాపూర్, కాగజ్ నగర్ పట్టణంలోని ఆదర్శనగర్ లో కొనసాగుతున్న సర్వే ప్రక్రియను కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్ల కోసం దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి సేకరించిన వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా యాప్ లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు సర్వే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించా రు. అంతకుముందు కలెక్టరేట్ జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, డీఆర్డీఓ దత్తారాంలతో కలిసి బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న రుణాలను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. అనంతరం జిల్లాలోని 105 స్వయం సహాయక సంఘాలకు మంజూరైన రూ.6 కోట్ల 89 లక్షల విలువైన చెక్కును అందజేశారు.

## చేపల వాహనంలో మద్యం తరలింపు

**మంచిర్యాల, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా ఇందారం నీలిమ వైన్స్ నుంచి బెల్ట్ షాపులకు అక్రమంగా మద్యం తరలిస్తుండగా మంగళవారం జైపూర్ బ్లూ కోట్ పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే ఇందారం నీలిమ వైన్స్ నుంచి టేకుమట్ల బెల్ట్ షాపులకు అక్రమంగా మద్యం తరలిస్తున్నట్లు రామగుండం కమిషనర్ కు అందిన పక్కా సమాచారంతో అప్రమత్తం అయిన బ్లూ కోట్ పోలీసులు అక్రమంగా మద్యం తరలిస్తున్న వాహనాన్ని పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. ముదిరాజులకు సబ్సిడీ కింద చేపల వ్యాపారానికి మంజూరు చేసిన వాహనంలో మద్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నారు.





## బోర్ వెల్ బండి అటవీ శాఖ కార్యాలయానికి తరలించాం

**బోథ్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**
మండలంలోని కంటేగామ, నిగిని గ్రామ శివారులో బోరు వేయడానికి వెళ్తున్న క్రమంలో చెట్లను నరికి వేస్తున్నారు. ఈ సమాచారంతో ఆదివారం సాయంత్రం అటవీశాఖ అధికారులు అక్కడికి చేరుకుని బోర్ వెల్ బండిని అటవీశాఖ కార్యాలయానికి తరలించినట్లు ఎఫ్ ఆర్ ఓ ప్రణయ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎఫ్ ఆర్ ఓ ప్రణయ్ మాట్లాడుతూ బోరుబావుల తవ్వకం కోసం వచ్చిన బోర్ వెల్ వాహనాన్ని తరలించకుండా కొంత మంది అటవీ శాఖ అధికారులతో తీవ్ర వాగ్వివాదానికి దిగినట్లు తెలిపారు. చివరకు ఉన్నతాధికారుల ఆదేశం మేరకు బోర్ వెల్ వాహనాన్ని తాము బోథ్ అటవీ శాఖ కార్యాలయానికి తీసుకు వెళ్తామని ఏదైనా సమస్య ఉంటే అక్కడ పరిష్కరించుకోవాలని గ్రామస్తులకు తెలిపారు. దీంతో బోర్ వెల్ వాహనాన్ని బోథ్ అటవీ శాఖ కార్యాలయానికి తరలించారు. ఈ విషయాన్ని ఎఫ్ఆర్ఓ ప్రణయ్ ను వివరణ కోరగా బోరు వేయడానికి వెళ్తున్న క్రమంలో అడ్డుగా వచ్చిన చెట్లను నరికి వేశారు. అందుకే బోర్ వెల్ వాహనాన్ని అటవీ శాఖ కార్యాలయానికి తరలించడం జరిగింది అని అన్నారు. నేరం రుజువైతే వీరిపై కేసు జరిమానా విధిస్తామన్నారు.





# ఆడిన బాసలూ... ఇచ్చిన మాటలూ.. ఏ (మాయే)

## పట్టువదలని సమగ్ర శిక్ష ఉద్యోగులు - ఎనిమిదవ రోజుకు చేరుకున్న సమ్మె

**నిర్మల్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**
ఆడిన బాసలూ ... ఇచ్చిన మాటలూ... ఏమాయే ...ఏ (మాయే)..అంటూ ఆవేదన , నిలదీతలతో ప్రభుత్వానికి తమ సమస్యలను ఏకరవు పెడుతూ కొనసాగిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె మంగళవారంతో ఎనిమిది రోజులకు చేరుకుంది. పట్టు వదలకుండా రోజుకో తీరు తమ పోరాట పంథాను మారుస్తూ ప్రభుత్వానికి తమ నిరసన సెగను చూపిస్తున్నారు .ఎన్నికలకు ముందు సీఎం ఇచ్చిన హామీ మేరకు తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరేవరకు సమ్మె కొనసాగిస్తామంటూ సమగ్ర శిక్ష ఉద్యోగులు ఒకవైపు పట్టు వదలకుండా ఉద్యమం కొనసాగిస్తుంటే ప్రభుత్వం మాత్రం తమకు పట్టనట్లుగా ఉండడాన్ని అందరూ తప్పు పడుతున్నారు . హామీ ఇచ్చాం ..నెరవేరుస్తాం..కొంచెం ఓపికతో ఉండండి అంటోంది ప్రభుత్వం.ఇంకెప్పుడు నెరవేరుస్తారు ,పట్టం ఎక్కి సంవత్సరం దాటింది . కనీసం టైం స్కేల్ అయిన ఇచ్చి ఆదుకోండి అంటున్నారు సమగ్ర శిక్ష ఉద్యోగులు , వారికి బాసటగా నిలుస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయ ,రాజకీయ సంఘాల నేతలు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వ అధినేతలతో ఉన్నత అధికారులతో వారి మొరను వినిపిస్తున్నారు .అటు అసెంబ్లీ ,కౌన్సిల్ సమావేశాల్లో సైతం ప్రతిపక్ష నాయకగణం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు .ఇదిలా ఉండగా సమగ్ర శిక్ష ఉద్యోగుల లేమి కార్యాలయాలు కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది . రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఈ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట వారం రోజులుగా జిల్లాలోని సమగ్ర శిక్ష ఉద్యోగులు ఏకధాటిపై నిలుచుని రోజుకో వినూత్న రీతిలో తమ నిరసనను తెలియజేస్తూ అందరి దృష్టిని ,మద్దతును పొందుతున్నారు .ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

# బాసర ఆలయానికి 2కోట్ల 55లక్షల ఎనభై ఆరు వేల ఆదాయం



**బాసర, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**
బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారి ఆలయ పరిధిలోని పలు షాప్‌ల నిర్వహనకు సంవత్సర కాలపరిమితి కి నిర్వహించిన బహిరంగ టెండర్ వేలం ద్వారా మంగళవారం ఆలయానికి 2కోట్ల 55లక్షల ఎనభై ఆరు రూపాయలు ఆదాయం సమకూరింది ఈ వేలం పాట నిర్వహణలో ఆలయ ఈవో నవీన్ కుమార్, ఆలయ ఏఈఓ సుదర్శన్ గౌడ్, పర్యవేక్షకులుగా నిజామాబాద్ అసిస్టెంట్ కమిషనర్ రవీందర్ వ్యవహరించారు. పోలీసు సిబ్బంది, షాప్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాలలో 37 కోట్ల

# 73 లక్షల రూపాయలు జమ

## అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**మంచిర్యాల, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లాలో 317 వరి ధాన్యం కొనుగోలు ద్వారా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి 37 కోట్ల 73 లక్షల రూపాయల నగదు సంబంధిత రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రతిపాదించిన 326 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటి వరకు 317 కొనుగోలు కేంద్రాల ద్వారా 32 వేల 609 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఇందులో 6 వేల 888 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం ఉందని, సంబంధిత 2 వేయి 402 మంది రైతుల ఖాతాలలో 37 కోట్ల 73 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 22 రైస్ మిల్లులకు సి.ఎం.ఆర్. అనుమతులు జారీ చేయడం జరిగిందని తెలిపారు.

# న్యూట్రిషన్ కమిటి ఏర్పాటు

**ఆదిలాబాద్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**
మంగళవారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా కలెక్టరేట్ సమావేశ మందిరంలో న్యూట్రిషన్ కమిటి ఏర్పాటు చేయనైనది. ఈ కమిటీ లో జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా అధికారి, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా ఉపాధికల్పన అధికారులు ఉన్నారు. ఇందులో భాగంగా వయస్సు వారీగా కొలిచే సామర్థ్యం, సప్లిమెంటరీ న్యూట్రిషన్ పంపిణీ యొక్క టార్గెట్ గ్రూప్ వైజ్ బ్రేకప్, పోషన్ ట్రాకర్ యొక్క హెరీమ్ సందర్శనల స్థితి, కమ్యూనిటీ బెస్ట్ ఈవెంట్స్, స్యామ్, మమ్స్ తక్కువ బరువున్న పిల్లలను గుర్తించడం స్యామ్ పిల్లల నిర్వహణ, సప్లిమెంటరీ న్యూట్రిషన్ యొక్క నాణ్యత పరీక్ష , పోషణ వాటిక గురించి సంబంధిత శాఖల అధికారులతో , అంగన్వాడీ భవనాలు, టాయి లెట్ నిర్మాణాలు, టాయి లెట్ నిర్మాణాలు, నీళ్ళ సదుపాయముల పై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.



# ముధోల్ హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఎస్సైకి సన్మానం

**ముథోల్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**
ముధోల్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో నూతనంగా ఇటీవలే బాధ్యతలను చేపట్టిన ఎస్సై సంజీవ్ కుమార్ ను ముధోల్ హిందూ ఉత్సవ సమితి కమిటీ అధ్యక్షులు రోళ్ల రమేష్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం మీ సేవలు అమూల్యమైనవని,ప్రజా సమస్యల పరిష్కారానికి న్యాయపరంగా కృషి చేయాలని, అదేవిదంగా ముధోల్ లో నీ పలు సమస్యలను సబ్ ఇన్స్పెక్టర్ దృష్టికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షులు దర్మపురి సుదర్శన్, ఉపాధ్యక్షులు తాటివార్ రమేష్,భాస్కరోళ్ల లవణ్, జంబుల సాయి ప్రసాద్, కోలేకర్ శంకర్, వెంకటాపూర్ రవీందర్, నిష్కాంత్, రాజేశ్వర్,మల్లేష్ పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేసి

# వివరాలను యాప్‌లో నమోదు చేయాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**కాగజ్‌నగర్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం నిరుపేదలకు గూడు కల్పించాలని ఉద్దేశంతో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఇంటింట సర్వే కార్యక్రమంలో భాగంగా సర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి సేకరించిన వివరాలను స్పష్టంగా ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల ఆదర్శనగర్ లో కొనసాగుతున్న సర్వే ప్రక్రియను కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కొరకు గతంలో చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి వివరాలను ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో భాగంగా ప్రతి 500 ఇండ్లకు ఒక సర్వే అధికారిని నియమించడం జరిగిందని, నిర్ణీత గడువులోగా సర్వే ప్రక్రియను పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ మున్సిపల్ కమిషనర్ అంజయ్య, గృహ నిర్మాణ శాఖ అధికారులు, సర్వే అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పెన్షనర్ల హక్కుల పరిరక్షణకు చర్యలు

**జాతీయ పెన్షనర్ల దినోత్సవ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**







**నిర్మల్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**

పెన్షనర్ల హక్కుల పరిరక్షణ కోసం అన్ని చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనంలో నిర్వహించిన జాతీయ పెన్షనర్ల దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమ ప్రారంభానికి ముందుగా ఆమె జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి రాధిక, డిటిఓ సరోజలతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పెన్షనర్ల హక్కులు, సంక్షేమానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. నేటి జాతీయ పెన్షనర్ల దినోత్సవ కార్యక్రమానికి హాజరైన పెన్షనర్లందరికి పెన్షనర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈరోజు మీరు అందించిన సేవలను గౌరవించుకోవడం, అనుభవాలను పంచుకోవడం కోసం ప్రత్యేకమైన రోజు అని తెలిపారు. మీరు చేసిన కృషి, నిబద్ధత, అంకితభావం ఫలితంగానే సమాజం ఈ స్థాయికి చేరుకుందని అన్నారు. జిల్లాకు ఎన్నో సంవత్సరాలుగా మీరు చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. సీనియర్ సిటిజన్ యాక్ట్ ద్వారా హక్కులు, రక్షణను పొందవచ్చు అని తెలిపారు. సంక్షేమ వసతి గృహాలను సందర్శించి విద్యార్థులకు మీ అనుభవాలను వివరిస్తూ వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దేలా మీ విలువైన సలహాలు, సూచనలు అందించాలని కోరారు. మీ హక్కుల రక్షణ, సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని ఈ సందర్భంగా కలెక్టర్ హామీ ఇచ్చారు. డిఎల్ఎస్ఏ కార్యదర్శి మాట్లాడుతూ, నేడు దేశవ్యాప్తంగా జాతీయ పెన్షనర్ల దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రతి రిటైర్డ్ ఉద్యోగి పెన్షన్ తీసుకోవడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని పెన్షన్ ఆర్థిక భద్రతనే కాకుండా జీవితానికి గౌరవాన్ని కలిగించేదని అన్నారు. నేటి సమాజంలో వయోవృద్ధులకు ఎదురైతున్న సమస్యల పరిష్కారానికి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ తరఫున చర్యలు తీసుకుంటామని తెలిపారు. మీ విలువైన సలహాలు, జీవితానుభవాలతో నేటి తరానికి మార్గనిర్దేశం చేయాలని కోరారు. అంతకుముందు పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు ఎంసీ లింగన్న మాట్లాడుతూ, పెన్షనర్ల సంఘ భవనం కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 5 లక్షలు జిల్లా కలెక్టర్ మంజూరు చేశారని తెలిపారు. సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్ల సంక్షేమానికి పడుతున్న కార్యక్రమాలను వివరించారు. అనంతరం మున్సిపల్ కార్మికులను, విశ్రాంత ఉద్యోగులను కలెక్టర్, అధికారులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్న కళ్యాణి, ఎస్టిఓ రమేష్, ఎంఆర్ఓ రాజు, సంఘం ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, విశ్రాంత ఉద్యోగులు, తదితరులు, పాల్గొన్నారు.

# బాల్యవివాహ రహిత సమాజం కోసం కృషి చేయాలి




**ఆదిలాబాద్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**

కంప్యూటర్ కాలంలో కూడా బాల్యవివాహాలు చేయటం బాధాకరమని, అలాంటి వివాహాలు లేని సమాజం కోసం మనమంతా కృషి చేయాలని జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాజేంద్రప్రసాద్ పిలుపునిచ్చారు. ఆపదలో ఉన్న ఆడపిల్లలు ఎవరైనా గళం విప్పి చెబితే వారి వివరాలు గోప్యంగా ఉంచడంతోపాటు, వారికి అన్ని శాఖల తరఫున రక్షణ కల్పించేందుకు పనిచేస్తున్నాయని, చట్టాలు బాలల హక్కుల సంరక్షణ పనిచేస్తుందని ఆయన తెలిపారు. మంగళవారం ఆదిలాబాద్ పట్టణంలోని బంగారిగూడలోని మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, కళాశాలలో షూర్ ఎన్జీఓ ఆధ్వర్యంలో బాల్యవివాహాలు, బాల కార్మికుల నిర్మూలన కోసం అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీసీపీఓ రాజేంద్రప్రసాద్, మహిళా సాధికారత జిల్లా కోఆర్డినేటర్ పవర్ యశోద, సఖి కేంద్రం నిర్వాహకురాలు సరస్వతి, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సతీష్, సీడీపీఓ వనజ హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీఓ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఎంత కష్టమొచ్చినా చదువును మధ్యలో ఆపివేయొద్దని అన్నారు. చదువులో ఏదైనా ఇబ్బంది వస్తే ధైర్యంగా తమ టీచర్లకు చెప్పుకోవాలన్నారు. ఆడపిల్లల రక్షణ కోసం 1098, 100, మహిళల కోసం 181 హెల్ప్ లైన్ నెంబర్లు, షీ టీం సభ్యులు 24 గంటల పాటు పనిచేస్తున్నారన్నారు. పిల్లల కోసం ప్రత్యేక రక్షణ చట్టాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బాల్యవివాహాలతో జీవితం అక్కడే ముగిసిపోతుందని అన్నారు. ఇందుకోసం పిల్లలందరూ ఎట్టి పరిస్థితుల్లో కూడా చదువు మధ్యలో మానివేయకుండా పూర్తి చేయాలన్నారు. బలవంతంగా పెళ్లికి తల్లిదండ్రులు, బంధువులు ఎవరైనా ఇబ్బంది పెడితే 1098 హెల్ప్ లైన్ నెంబర్‌కు సంప్రదించాలన్నారు. ఆదిలాబాద్ జిల్లా విద్యార్థులు ఇతర దేశాలలో సైతం చదువుకుంటున్నారని, కొందరు ఉద్యోగాలు చేస్తున్నారని గుర్తు చేశారు. భయపడకుండా 181,100,1098 కు టోల్ ఫ్రీ నెంబర్ కు సంప్రదించాలన్నారు. అనంతరం షూర్ ఎన్జీవో రూపొందించిన బాల్య వివాహ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పరిహిన్ సుల్తానా, షూర్ ఎన్జీవో డిస్టిక్ కోఆర్డినేటర్, ఫీల్డ్ సూపర్వైజర్ తోట సుమలత, ఐసీడీఎస్ సూపర్వైజర్ లక్ష్మి, అంగన్వాడీ టీచర్ నిర్మల, 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి శిబిరానికి స్పందన



**కాగజ్‌నగర్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**

కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో ని కిమ్స్ మల్టిస్పెషలిటీ ఆసుపత్రిలో కొత్తపల్లి వెంకట లక్ష్మీ - చంద్రయ్య మెమోరియల్ సర్విస్ సొసైటీ వ్యవస్థాపకులు మరియు బిజెపి కొమురం భీం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ డాక్టర్ కొత్తపల్లి అనితలి గార్ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచితం కంటి పరీక్షలకు 29 మంది హాజరు కాగా వారిలో 8 మందికి శస్త్రచికిత్స అవసరమని ఈ సందర్భంగా కంటి పరీక్షలకు వచ్చిన వృద్ధులను అధైర్య పడవద్దని లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి సహకారంతో ఉచితంగా ఆపరేషన్ లు చేపిస్తామని ఈ ఉచిత కంటి శిబిరం ప్రతి మంగళవారం నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని ప్రజాలందురు సద్వినియోగపర్చుకోగలరని అన్నారు ఈ కార్యక్రమంలో ఆప్తమలజిస్ట్ శ్రీనాథ్, ఐ క్యాంప్ ఇన్చార్జి గోపి పాల్గొన్నారు.

## పోలీస్ లాంఛనాలతో తిరుపతయ్య అంతక్రియలు.

### కన్నీరు పెట్టుకున్న తోటి ఉద్యోగులు

**ఆసిఫాబాద్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని సిసిఎస్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న తిరుపతయ్య గుండెపోటుతో నిన్నటి రోజున మరణించడం జరిగింది. వారి మృతదేహాన్ని వారి స్వగ్రామమైనటువంటి పెద్దపెల్లి జిల్లాలోని జమ్మికుంటకు పంపించడం జరిగింది. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు షోక్ శక్స్ పరేడ్ నిర్వహించి పోలీస్ లాంచనాలతో వారి మృతదేహానికి అంతక్రియలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిఫాబాద్ జిల్లా పోలీసు సంఘం అధ్యక్షులు ఎం విజయ శంకర్ రెడ్డి , జిల్లా సిసిఎస్ సిబ్బంది తో పాటు రామగుండం కమిషనరేట్ నుంచి సిఐ రవీందర్ పాల్గొన్నారు.

# లగచర్ల రైతులకు అండగా ఉంటాం

**అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలి**

**బైంసాలో బీఆర్ఎస్ నేతల నిరసన..**



**భైంసా, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**

తమ భూముల విషయంలో ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ ఆందోళనలు చేపట్టిన లగచర్ల రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని ఆ పార్టీ ముథోల్ నియోజకవర్గ సమన్వయ సమితి సభ్యులు డా. కిరణ్ కొమ్రేవార్ పేర్కొన్నారు. వారిపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం భైంసాలో నిరసన చేపట్టారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రైతులపై అక్రమంగా కేసులు నమోదు చేయించిందన్నారు. అక్రమాలను, అన్యాయాలను ప్రశ్నించే వారి గొంతు నొక్కే రీతిలో నిర్బంధకాండా కొనసాగిస్తుందని దుయ్యబట్టారు. లగచర్ల రైతులు అకారణంగా నెల రోజులుగా జైలు జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జైలులో అనారోగ్యంతో అస్వస్థతకు గురైన ఓ గిరిజన రైతును చికిత్సల కోసం బేడీలు వేసి ఆసుపత్రికి తీసుకెళ్లడం ప్రభుత్వ దురాహంకార దమనకాండా విమర్శించారు. వారిపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయకుండా ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.









# క్రీడల ద్వారా ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుంది

## సి. ఎం. కప్-2024 క్రీడా పోటీలలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**

క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం, మానసిక విల్లాసం కలుగుతాయని, క్రీడారంగా అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సిఎం కప్-2024 క్రీడా పోటీలలో భాగంగా మంగళవారం రోజున జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి పోటీలను జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజ్ వీరు, జిల్లా అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సి. ఎం. కప్ -2024 లో భాగంగా జిల్లాలోని గ్రామ పంచాయతీలు, మండల, మున్సిపల్ స్థాయి పోటీలను పూర్తి చేసుకుని ప్రతి మండలం, మున్సిపాలిటీ నుండి ఒక టీం జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మంగళవారం వాలీబాల్, బాస్కెట్ బాల్, నెట్ బాల్, యోగ పోటీలు నిర్వహించడం జరిగిందని, 18వ తేదీన కబడ్డీ, బాక్సింగ్, తైక్వాండో, కిక్-బాక్సింగ్, 19న ఉషోదయ ఉన్నత పాఠశాలలో ఖోఖో, రెజ్లింగ్, బేస్‌బాల్, చెస్, సెవన్‌హిల్స్ పాఠశాలలో అథ్లెటిక్స్, ఫుట్ బాల్ పోటీలు, 20వ తేదీన కరాటే, జూడో, హ్యాండ బాల్, ఉషూ, 21వ తేదీన హైటెక్ సిటీ క్లబ్‌లో బ్యాడ్మింటన్, స్విమ్మింగ్, హత్యపతియా, టేబుల్ టెన్నిస్ ఇతర క్రీడాంశాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్రీడా పోటీల నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాస్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని, జిల్లా క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడా రంగా అభివృద్ధి కోసం ప్రభుత్వం క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటుందని, విద్య, ఉపాధి రంగాలలో క్రీడలకు కోటా కేటా యించడం జరిగిందని తెలిపారు. క్రీడలతో ఆరోగ్యంగా ఉండడంతో పాటు విద్య, ఉపాధిలో రాణించేందుకు ఏకాగ్రత పెంపొందుతుందని, జీవితంలో ఎంచుకున్న ఉన్నత స్థానానికి ఎదిగేందుకు దోహదపడుతుందని అన్నారు. ఈ క్రీడా పోటీలతో గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులలో దాగివున్న ప్రతిభను రాష్ట్రస్థాయికి తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని షెడ్యూల్డ్ కులాల బాలుర వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థుల గదులు, వంటశాల, మధ్యాహ్న భోజన నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంలో భాగంగా ఈ నెల 14న డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచడం జరిగిందని, విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని సకాలంలో అందించాలని, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, షెడ్యూల్డ్ కులముల కార్పొరేషన్ ఈ.డి. దుర్గా ప్రసాద్, జిల్లా షెడ్యూల్డ్ కులముల ఉపసంచాలకులు పోటు రవీందర్ రెడ్డి, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్,జిల్లా రవాణా శాఖ అధికారి సంతోష్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

---

## కొలాం సంఘ నాయకులు కొలవార్‌లపై చేస్తున్న ఆరోపణలను

# తీవ్రంగా ఖండిస్తున్నాం



**బెజ్జూర్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**

కొమురం భీం జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలోని ఆదివాసీ భవనంలో ఆదివాసీ కొలవార్ సంఘం నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెద్దల సంతోష్ మాట్లాడుతూ ఈనెల 16న ఉట్నూర్ ఐ టి డి ఏ వద్ద ధర్నా కార్యక్రమం చేసిన కొలాం సంఘం నాయకులు ఆ కార్యక్రమంలో కొలాం నాయకులు కొలవాలర్ సమాజం పైన చేస్తున్న ఆరోపణలు సరైనది కాదన్నారు మ ఆత్మగౌరవన్ని దెబ్బతీసే విధంగా కొలాం నాయకులు ప్రవర్తిస్తున్నారు. మా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బుర్స పోచయ్య ను కొలాం వారు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని మేము తీవ్రంగా కండిస్తున్నము. మేము రాజ్యాంగం ఏర్పడ్డ నుంచి అప్పటినుండి మేము ఆదివాసీ పి వి టి జి లుగా రాజ్యాంగం కల్పించిన హక్కు, మేము మొదటి నుండి మన్నేర్ వార్లుగా ఉండేవాళ్ళం మాపై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సర్వేలు చేసి మాకు 2002లో మన్నేవార్ లకు బదులుగా కొలవార్ గా పర్యాయ పదంగా గుర్తించింది అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఆత్రం భక్కయ, సిడం సక్కరం, ఉపాధ్యక్షులు మేకల శ్యామ్ రావు, మానేపల్లి మల్లేష్, బుర్రిపోషం, బండి జయరాం, దిగుడే సురేష్, మానేపల్లి గణేష్, గువ్వల పోషం, సేగం మధునయ్య, కట్టెకోల వసంత్, అరుపటి లక్ష్మయ్య, సంద్ర మల్లేష్, మండిగ చంటి, పోల్క వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

---

# మానవ సేవే మాధవ సేవ





## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముఖాడే ఉత్తం

**ఇంద్రవెల్లి, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**

ఆపదలో ఉన్న తోటి మనిషిని సహాయం చేయాలనే గొప్ప సంకల్పంతో సత్యాత్మ క్లిప్తా సేవ సమితి వారు నిరుపేదలకు అనేక సేవలు అందించడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముఖాడే ఉత్తం పేర్కొన్నారు. మంగళవారం ఇంద్రవెల్లి మండలంలోని అంజీ, మర్క గూడా, నవగూడా,గ్రామాల్లోని నిరుపేద కుటుంబాలకు సత్యాత్మ క్లిప్తా సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రామారావ్ తో కలిసి దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. చలి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నిరుపేద కుటుంబాలకు దుప్పట్లను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఏడాది సత్యాత్మ క్లిప్తా సేవ సమితి వారు జిల్లాలోని మారుమూల గ్రామాల్లోని నిరుపేదలకు సహాయం చేయడం జరుగుతుందని తెలిపారు.

---

# బస్సులో మర్చిపోయిన మొబైల్ అప్పగింత



**ఆసిఫాబాద్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులో ఆసిఫాబాద్ నుండి చంద్రపూర్ ప్రయాణం చేసి, బస్సులో మొబ్కెల్ ఫోన్ ను మర్చిపోయి దిగిన విజయలక్ష్మి గిరీష్ చంద్రపూర్ వాస్తవ్యురాలి మొబ్కెల్ ఫోన్ను ఆర్టీసీ యాజమాన్యం తిరిగి అప్పగించారు. మంగళవారం రోజు ఆసిఫాబాద్ నుండి చంద్రపూర్ కు టి జి ఆర్ టి సి లో ప్రయాణిస్తూ మొబ్కెల్ ఫోన్ ను బస్సులోనే మర్చిపోవడంతో డ్రైవర్, కండక్టర్లు గుర్తించి డిపో మేనేజర్ విశ్వనాథ్ గారికి సమాచారం అందించారు. ఈ విషయంపై విజయలక్ష్మి గిరీష్ ఫిర్యాదు చేయగా, తిరిగి ఆమెకు మహారాష్ట్రలోని రాజుర డిపో బస్ స్టేషన్ నందు కండక్టర్ కే రమేష్ మొబైల్ ఫోన్ను అప్పగించారు. దీంతో టీఎస్ ఆర్టీసీ సిబ్బందిని పలువురు అభినందించారు.

---

## గంజాయి సాగు

# చేస్తున్న ఇద్దరికి జైలు

**ఆసిఫాబాద్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**

గంజాయి సాగు చేస్తున్న కేసులో ఇద్దరు నిందితులకు మూడు సంవత్సరాల చొప్పున కఠిన కారాగార జైలు శిక్ష మరియు 25 వేల రూపాయల చొప్పున జరిమానా విధిస్తూ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్ కోర్ట్ అసిఫాబాద్ ప్రధాన న్యాయమూర్తి ఎంవి రమేష్ గారు తీర్పు ఇచ్చారు. జైనూర్ సీఐ రమేష్ గారు తెలిపిన వివరాల ప్రకారం లింగాపూర్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఉద్ధవ్ సింగ్ గారు సిబ్బందితో తేది:28. 07.2021 న ఉదయం 10 గంటల సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉండగా లింగా పూర్ మండలం వంజరిగూడ గ్రామనికి చెం దిన మావలే గోవింద్, దొంద్రం అను ఇద్దరు వ్యక్తులు రెండు సంచులతో అనుమానితంగా కనబడడం జరిగింది . వారి వద్ద గల సంచులలో తనిఖీ చేయగా గంజాయి లభ్యమైంది. వారిని విచారించగా వారి ఇంటి వద్ద గల వ్యవసాయ క్షేత్రంలో గంజాయిని సాగు చేస్తు, విక్రయాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. అప్పటి లింగాపూర్ ఎస్సై సందీప్ నిందితుల ఇంటి వద్ద తనిఖీ చేయగా గంజాయి చెట్లు లభ్యమయ్యాయి. జేనూర్ సీఐ హనూక్ గారు వారిపై ఎన్డీపీస్ చట్టం ప్రకారం కేసు బుక్ చేసి కోర్టులో హాజరుపరచగా పి పి జగన్మోహన్రావు గారు సాక్షులను కోర్టులో హాజరుపరచగా గౌరవ జడ్జి గారు విచారణ జరిపి నేరం చేసినట్టు రుజువు కావడంతో నిందితులకి మూడు సంవత్సరాల చొప్పున కఠిన కారాగార జైలు శిక్ష మరియు 25000 రూపాయలు చొప్పున జరిమాన విధిస్తూ జిల్లా జడ్జ్ గారు తీర్పు ఇవ్వడం జరిగింది. డిఎస్పి కరుణాకర్ , జైనూర్ సిఐ రమేష్, ఎస్సై రామకృష్ణ, కోర్టు అసిఫాబాద్ డివిజన్ లైజనింగ్ ఆఫీసర్ రామ్ సింగ్ కోర్ట్ సిబ్బందిని డివి శ్రీనివాసరావు అభినందించారు.

# రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలి



**ఆసిఫాబాద్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**
మైనర్ డ్రైవింగ్ మరియు రాష్ డ్రైవింగ్ పై కఠిన చర్యలు జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఆధ్వర్యంలో నిర్వహించబడిన నెలవారి జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ మీటింగ్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల ఉన్నత అధికారులతో పాటు నేషనల్ హైవే అథారిటీ అధికారులు, ఆర్ అండ్ బి ఇంజనీర్ మరియు పంచాయతీ రాజ్ రోడ్ శాఖ అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ గారు మాట్లాడుతూ గత నెలలో జరిగిన రోడ్డు ఆక్సిడెంట్లను వివరాలను అడిగి తెలుసుకుని వాటికి గల కారణాలను విశ్లేషించారు. కనీస రోడ్డు భద్రత ప్రమాణాలను పాటించడం ద్వారా జరిగేటువంటి రోడ్ యాక్సిడెంట్లను నివారించవచ్చని తెలియజేశారు. వాటిని నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. జాతీయ రహదారిపై పరిమితికి లోబడి వాహనం వేగం ఉండాలని పరిమితికి మించి వాహనాన్ని నడిపినట్లయితే స్పీడ్ గన్ ద్వారా గుర్తించి వారిపై ఫైన్ నమోదు చేయడం జరుగుతుందని అదేవిధంగా వాహనదారులు కచ్చితంగా వాహనానికి సంబంధించిన కాగితాలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లాలో 45 బ్లాక్ స్పాట్లను గుర్తించినట్లు తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలలో సంభవించిన మరణాలలో 70% నేషనల్ హైవే మీదనే జరిగినట్టుగా గుర్తించారు. ఈ ప్రమాదాలకు ముఖ్య కారణం అతివేగంగా మరియు నిర్లక్ష్య పూరిత డ్రైవింగ్ అని తెలియజేశారు. అదేవిధంగా రోడ్డు పక్కన గల విద్యాసంస్థలు ఉన్న స్థలాలలో స్పీడ్ బ్రేకర్స్ అమర్చాలని మరియు రోడ్డుపై గల అనవసర స్పీడ్ బ్రేకర్లను తొలగించాలని తెలియజేశారు. స్కూల్ పిల్లలు ఎవరైనా రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అదేవిధంగా అనుమతించబడిన వేగం వరకే వాహనాలు నడపాలని అతివేగంగా, రాంగ్ రూట్లో వాహనాన్ని నడిపి ప్రమాదాన్ని కొని తెచ్చుకోకూడదని తెలియజేశారు. రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి వాటిని గుర్తించి వారికి ఫైన్ విధించడం జరుగుతుందని అదేవిధంగా రోడ్డుపైన వాహనాలను పార్కింగ్ చేయకుండా నిర్దేశించిన ప్రదేశంలో పార్కింగ్ చేయడం ద్వారా ట్రాఫిక్కు అంతరాయం ఉండదని తెలిపారు. జాతీయ రహదారికి ఇరు పక్కన గల గ్రామాలలో పశు యజమానులు పశువులను రోడ్డుపైన కట్టి వేయకుండా ఉండాలని రాత్రివేళలో వీటి ద్వారా ప్రమాదం జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.

## రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**జన్నారం, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**
రైతు నేస్తం కార్యక్రమాన్ని మండలంలోని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు బి. ప్రసాద్ అన్నారు. మంగళవారం రోజున ఉదయం జన్నారం మండలంలోని పోనకల్ రైతు వేదికలో ప్రతి మంగళవారం నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొని రైతు నేస్తం కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ యాసంగి పంట లో సస్య సంరక్షణ చర్యలు తీసుకోవాలని, డాక్టర్ ఎస్. మాలతి యాసంగి పంటల సస్య సంరక్షణ చర్యలపై చేసిన పలు సలహాలు, సూచనలను రైతులు పాటించాలని కోరారు. అనంతరం రైతు వేదిక సమీపంలో నిర్వహిస్తున్న డిఆర్డిఏ వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి తప్ప, తాలు లేకుండా చూసుకోవాలని, ఎండిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారిని సంగీత, విస్తరణ అధికారులు త్రిసంధ్య, దివ్య, సాయి, లవన్ కుమార్, అక్రమ్, మరియు రైతులు, తదితరులు పాల్గొన్నారు.




## అంబేద్కర్ విగ్రహానికి వినతి



**బెల్లంపల్లి, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**
ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పిటిసి మాజీ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ ,మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ ,బెల్లంపల్లి బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ నూనెటి సత్యనారాయణ , టిఆర్ఎస్వి జిల్లా ప్రెసిడెంట్ బడికెల శ్రావణ్ మాట్లాడుతూ లగాచర్ల గిరిజన దళిత రైతులపై అక్రమంగా కేసులు పెట్టి వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ అవమానియా అణిచివేత విధానాలకు నిరసనగా రైతన్నలపై గిరిజనులపై దళితులపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి వారిని వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అక్రమ కేసులు పెట్టిన రైతులను వెంటనే విడుదల చేసెంత వరకు బీఆర్ఎస్ పార్టీ ఈ పోరాటాన్ని కొనసాగిస్తామని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేయడం జరిగింది రాజ్యాంగం విరుద్ధంగా లగాచర్ల రైతన్నల పై గిరిజనులపై దళితులపై అక్రమ కేసులు పెట్టిన వారిపై కూడా వెంటనే కేసులు నమోదు చేయాలని బెల్లంపల్లి నియోజకవర్గ . బి . ఆర్. ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు. వారితో పాటు మునిసిపల్ కోఆప్షన్ నెంబర్ షేక్ వాజిద్ ,బెల్లంపల్లి టౌన్ మైనార్టీ ప్రెసిడెంట్ అలిభాయ్ ,టౌన్ యూత్ ప్రెసిడెంట్ సబ్బని అరుణ్ గారు,మాజీ కౌన్సిలర్ రాములు ,టౌన్ సెక్రెటరీ రేవెల్లి విజయ్ ,మండల అధికార ప్రతినిధి కొమ్మర లక్ష్మణ్ గారు,బిఆర్ఎస్ పార్టీ పలు వార్డు ప్రెసిడెంట్లు ఆశాది మధు,మద్దెల గోపి,గద్దెల ధర్మేందర్,తొంగపల్లి వెంకటేష్,పైడిమల్ల శేఖర్,బండారి ప్రవీణ్ కుమార్ ,టౌన్ మైనార్టీ నాయకులు సాజిద్, ఖలీల్,పాషా,కలీల్ మరియు నాయకులు దాసరి సతీష్, చరణ్, సురేష్, మణి, లడ్డు, మంజిత్ లు తదితరులు పాల్గొన్నారు.

## లగచర్ల రైతుల పై అక్రమ కేసులు ఎత్తివేయాలి

**బజార్‌హత్నూర్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**
లగచర్ల రైతుల పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కానిందే రాజారామ్, సీనియర్ నాయకులు చిలుకూరి భూమన్న లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో లగచర్ల ఘటనకు నిరసనగా అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు బేడీలు వేసి జైళ్ళలో నిర్బంధించి థర్డ్ డిగ్రీ ప్రయోగించడం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పాలనకు నిదర్శనమని అన్నారు. రైతుల కుటుంబాలను హింసించడం దారుణమని, రైతుల పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి



వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు లక్ష్మణ్, జనార్ధన్, శరత్, సాయి చైతన్య పాల్గొన్నారు.



### సామాజిక అంశాలపై
## అవగాహన

**ఆసిఫాబాద్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**
జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు మరియు అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు పర్యవేక్షణలో కాగాజ్ నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పాఠశాలలో జిల్లా పోలీసు కళాబృందం వారు నూతన చట్టాలు,రోడ్డు ప్రమాదాలు మరియు ట్రాఫిక్ నియమాలు, సైబర్ మోసాలు, గంజాయి నివారణ పై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా ఎస్.ఐ సందీప్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు విప రీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేర గాళ్ల మాయ మాటలు నమ్మి మోసపో వద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే వెంటనే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని, అదేవిధంగా పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించలని కోరారు. పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని, ప్రభుత్వం , పోలీస్ తరపున అన్ని విధాల సహాయహకారులు ఉంటాయని అన్నారు. గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు విద్యార్థులకు వివరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు. గ్రామంలో చిన్న చిన్న తగాదాలకు పోయి జీవితం నాశనము చేసుకొవద్దని, నేరరహిత గ్రామాలుగ చేయడానికి ప్రజలు కృషి చేయాలనీ సూచించారు. మంత్రాలు తత్రాలు ముడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు,లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు ఎస్. ఐ సందీప్ గారు మరియు పోలీసు సిబ్బంది, పోలీస్ కళా బృందం సభ్యులు రాంచందర్, చంద్రశేఖర్, సంఘవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## జన్నారంలో విశ్రాంత ఉద్యోగుల దినోత్సవ వేడుకలు

**జన్నారం, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండల కేంద్రంలో ఉన్న విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో మంగళవారం రోజున జన్నారం మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో "పెన్షనర్స్ డే" విశ్రాంత (ఉద్యోగుల దినోత్సవం) ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జన్నారం మండల తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ మహేష్ మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు చేసిన సేవలు అభినందనీయమని అన్నారు. డిసెంబర్ 17 పెన్షనర్స్ డే విశ్రాంత ఉద్యోగుల దినోత్సవం సందర్భంగా 1954 - 55 సంవత్సరంలో జన్మించిన శెట్టి. సత్య నారాయణ, చిదురాల అంకయ్య, బి. దుర్గా ప్రసాద్, మన్నాన్, యాద పుల్లయ్య, గుర్రాల మురళి, నిస్సార్ అలీ, జె.గంగామని విశ్రాంత ఉద్యోగులను శాలువాలు కప్పి పూల మాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజ మనోహర్ రెడ్డి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ మహేష్, జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డి. కృష్ణ, ఉపాధ్యక్షులు: సత్యనారాయణ, మల్లయ్య, కనకయ్య మండల అధ్యక్షులు అడ్డగూరి భూమన్న, ప్రధాన కార్యదర్శి :కస్తూరి నాగేశ్వర్, ఉపాధ్యక్షులు దేవయ్య, అసోసియేట్ అధ్యక్షులు :భాస్కర్ గౌడ్, కోశాధికారి:బుచ్చన్న మురళి, తారచంద్, పి. రాజయ్య, సత్యనారాయణ,నాయిని లచ్చన్న,దుర్గా ప్రసాద్, గంగామణి, శారదా తదితరులు పాల్గొన్నారు.

ప్రభాత సమాచారం Digital Edition
తెలంగాణ తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్ ఉమ్మడి
జిల్లా వార్తలు




# ఖానాపూర్‌ను రెవెన్యూ డివిజన్ చేయాలి

**సిద్దిపేట నుండి వచ్చే బస్సులను గోడిసిర్యాల మీదుగా మళ్లించండి**

**అసెంబ్లీలో ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్**

**ఖానాపూర్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**

ఖానాపూర్‌ను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కోరారు. మంగళవారం అసెంబ్లీలో మాట్లాడారు. మాజీ సీఎం కెసిఆర్ ఖానాపూర్ ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తామని అబద్దపు మాటలు చెప్పి అధికారాన్ని చేజికించుకున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజలను మోసం చేసిందన్నారు. గతంలో అనేక సార్లు ఖానాపూర్ ను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని ఉద్యమాలు, ధర్నాలు రాస్తారోఖోలు నిర్వహించారని గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికలో ఖానా పూర్‌ను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చామని, కచ్చితంగా ప్రభుత్వం ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని త్వరగా ఖానాపూర్ రెవెన్యూ డివిజన్ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు విజ్ఞప్తి చేశారు. సిద్ధిపేట నుండి దస్తురాబాద్ గోడిసిర్యాల మీదుగా బస్సులు మళ్లించాలి కరీంనగర్ సిద్ది పేట ఆర్టీసీ డిపో నుండి దస్తురాబాద్ మండలం గోడిసిర్యాల మీదుగా బస్సులను మళ్లించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ కోరారు. పలు మార్లు వినతి పత్రం రాశామని సమస్య త్వరగా పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. బస్సులను మళ్లించడం ద్వారా ప్రయాణికుల రవాణా కష్టాలు తిరుతాయన్నారు.

## గ్యారెంటీలతో ప్రజలను వంచించిన కాంగ్రెస్

**బీజేపీ సంస్థాగత రాష్ట్ర ఎన్నికల అధికారి యెండల లక్ష్మీరాయణ..**



**మంచిర్యాల, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో ప్రజలను వంచించిందని బీజేపీ సంస్థాగత రాష్ట్ర ఎన్నికల అధికారి యెండల లక్ష్మీరాయణ అన్నారు. జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ అధ్యక్షతన జిల్లా కార్యాలయంలో నిర్వహించిన వర్క్‌షాప్‌నకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పదేళ్లు బీఆర్ఎస్ ప్రజలను మోసగిస్తే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదే దారిలో నడుస్తోందని ఎద్దేవా చేశారు. ఏడాదిలోనే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. బీజేపీని బూత్‌స్థాయిలో బలోపేతం చేయాలని సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి బద్దం లింగారెడ్డి, నాయకులు పెద్దపల్లి పురుషోత్తం, రజనీష్ జైన్, దుర్గం అశోక్, ముల్కల్ల మల్లారెడ్డి, కొయ్యల ఏమాజీ, ఎనగందుల కృష్ణమూర్తి, అమరాజుల శ్రీదేవి, గాజుల ముఖేష్‌గౌడ్, ముత్తేత సత్తయ్య, మోటపలుకుల గురువయ్య, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## ఫుడ్ పాయిజన్ కారణం కాదు

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**

మైనార్టీ పాఠశాల వసతి గృహ విద్యార్థుల అనారోగ్యానికి ఫుడ్ పాయిజన్ కారణం కాదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. మైనారిటీ పాఠశాల విద్యార్థుల అనారోగ్యంపై ప్రాంతీయ స్థాయి సమన్వయకర్త విచారణ నివేదిక ప్రకారం, నిన్న సాయంత్రం ఐదుగురు విద్యార్థులు స్నాక్స్, ఆహారం అతిగా తీసుకోవడం వల్ల స్వల్ప అనారోగ్యానికి గురి కావడంతో వెంటనే జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినట్లు తెలిపారు. జిల్లా వైద్యాధికారి, ఆర్ బి ఎస్ కే బృందం, ప్రత్యేక అధికారి, సారంగాపూర్ మండలం డిప్యూటీ తహసిల్దార్, ఇతర అధికారులు వసతి గృహాన్ని తనిఖీ, చేసి విద్యార్థులతో మాట్లాడి ఎటువంటి ఫుడ్ పాయిజన్ జరగలేదని నిర్ధారించినట్లు తెలిపారు. అధికారులు ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న విద్యార్థులను కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారని, విద్యార్థుల అనారోగ్యానికి ఫుడ్ పాయిజన్ కారణం కాదని, ఫుడ్ పాయిజన్ వదంతులను, అసత్య ప్రచారాలను నమ్మవద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# వైద్య సిబ్బందిని నియమించేలా కృషి



**బెల్లంపల్లి, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**

వైద్య సిబ్బందిని నియమించేలా కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బెల్లంపల్లి ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని డయాలసిస్ సెంటర్, ల్యాబ్, వివిధ విభాగాలు, వార్డులను ఆయన పరిశీలించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను అక్కడే ఉన్న రోగులను అడిగి తెలుసుకున్నారు. కావలసిన సౌకర్యాలను రోగులను అడిగారు. వైద్య నిపుణులను నియమించాలని వారు కలెక్టర్ ను కోరారు. స్పందించిన కలెక్టర్ ఆసుపత్రికి క్యాడర్ స్ట్రెంత్ జీవో జారీ చేసేలా రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ కు నివేదించనున్నట్టు తెలిపారు. ఇక్కడ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ఏర్పాటుకు ప్రతి పాదనలు పంపాలని, ఎక్కువ ప్రసవాలు జరిగేలా చూడాలని ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్? డాక్టర్ జీడి రవికుమార్ ను ఆదేశించారు. ఆసుపత్రి ప్రహరీ నిర్మాణం కోసం ప్రతి పాదనలు పంపాలని సూచించారు. ఆస్పత్రిలో వైద్యులు, వైద్య సిబ్బంది నియామకానికి కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# ఆదిలాబాద్‌లో ఘనంగా పెన్షనర్స్ డే






**ఆదిలాబాద్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**

మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే ఆత్మీయ సమ్మేళన సంబురాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని రిటైర్డ్ ఉద్యోగులను మెమోంటో, శాలువాలతో సన్మానించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ పెన్షనర్స్ డే శుభాకాంక్షలు తెలుపుతూ పెన్షనర్లకు డిసెంబర్ 17 ఒక ముఖ్యమైన రోజని అన్నారు. 1982లో ఇదే రోజున పదవీ విరమణ పొందిన అధికారులు , పెన్షనర్ల కు గౌరవం , మర్యాదలకు హామీ ఇస్తూ సుప్రీంకోర్టు కీలకమైన తీర్పును వెలువరించింది. 17.12.1982 తీర్పు ద్వారా సమాజానికి గౌరవం తీసుకురావడానికి సంవత్సరాల తరబడి పోరాడిన స్వర్గీయ నకరాను కృతజ్ఞతతో స్మరించుకోవడానికి మన దేశంలో "పెన్షనర్స్ డే" జరుపుకుంటున్నామని అన్నారు. పింఛనుదారుల దినోత్సవం నాడు, పింఛన్‌పై అప్రసిద్ధ నకరా కేసులో అప్పటి ప్రధాన న్యాయమూర్తి - సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వైవీ చంద్రచూడ్ ఇచ్చిన మైలురాయి తీర్పులోని మాటలను మరోసారి పరిశీలిద్దాం. "పింఛను అనేది ఒక బహుమానం కాదు, యజమాని యొక్క తీపి సంకల్పం మీద ఆధారపడి దయతో కూడిన విషయం కాదు, లేదా ఎక్స్‌గ్రేషియా చెల్లింపు కాదు. ఇది గతంలో అందించిన సేవలకు చెల్లింపు. ఇది సామాజిక-ఆర్థిక న్యాయం అందించే సామాజిక సంక్షేమ చర్య. వృద్ధాప్యంలో తమను వదిలిపెట్టబోమనే భరోసాతో తమ జీవితపు ఉచ్ఛస్థితిలో యజమాని కోసం నిరంతరం శ్రమించిన వారు విసుగు" ఈ సందర్భంగా ఎలాంటి సమస్యలున్న నా దృష్టికి తీసుకురావాలని, నావంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



## డబుల్ బెడ్రూం ఇండ్ల సమగ్ర నివేదికలు సమర్పించాలి

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**

రెండు పడకల గదుల నిర్మాణానికి సంబంధించిన సమగ్ర నివేదికలను తక్షణం సమర్పించాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలపై తహసిల్దారులు, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో చేపట్టిన రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణాలపై సమగ్ర నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలో మంజూరైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, పరిపాలన అనుమతులు పొందినవి, పూర్తి అయినవి, ఇంకనూ నిర్మాణంలో ఉన్న వాటి పురోగతిపై సమగ్ర నివేదికలు అందించాలని సూచించారు. అలాగే ఇప్పటివరకు లబ్ధిదారులకు అందించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో విద్యుత్తు, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మండలాల వారీగా మంజూరై చేపట్టిన ఇండ్ల పురోగతి పై కలెక్టర్ చర్చించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డిఓ రత్న కళ్యాణి, పంచాయతీరాజ్ ఈఈ శంకరయ్య, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విడిపోయిన... గూడ్స్ రైలు బోగీలు

**తాండూర్, డిసెంబర్ 17 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా తాండూరు మండలం ఐబీ సమీపంలో (రేచిని రోడ్, రైల్వే స్టేషన్ల మధ్య) మంగళవారం సాయంత్రం గూడ్స్ రైలు బోగీలు విడిపోయాయి. కాగజ్ నగర్ వైపు నుంచి మంచిర్యాల వైపు వెళ్తున్న గూడ్స్ రైలుకు బోగీకి బోగీకి మధ్యలో ఉండే కప్లింగ్ ఊడిపోవటంతో రైలు బోగీలు విడిపోయాయి. రైల్వే అధికారులు, సిబ్బంది అప్రమతమై మరమ్మతులు చేసి గూడ్స్ రైలును పంపించారు.

